

GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 04-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్








# ఖాజాగూడలో ప్రభుత్వ భూమిపై పత్రాల మాయాజాలమా..?

- సర్వే నం.27/1పై అధికారుల మౌనం.. అనుమానాస్పద సేల్ డీడ్, అగ్రిమెంట్ ల వెనుక అసలు కథేంటి..?
- ప్రభుత్వ భూమి అయితే ప్రైవేట్ హక్కులు ఎలా వచ్చాయి?
- సేల్ డీడ్... అగ్రిమెంట్ లకు ఆధారం ఏమిటి?
- పత్రాలను పరిశీలించింది ఎవరు..? అనుమతులు ఇచ్చింది ఎవరు..?
- తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది..

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:**

శేరిలింగంపల్లి మండలంలో ఖాజాగూడలోని సర్వే నంబర్ 27/1కు సంబంధించి ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ నిర్మాణం జరుగుతోందన్న అంశంపై ఇప్పటికే పలు ప్రశ్నలు లేవనెత్తినా.. సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటికీ స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది.రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి ప్రభుత్వ భూమిగా ఉన్నదన్న అంశం తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. అదే భూమిపై ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో సేల్ డీడ్, అగ్రిమెంట్ వంటి పత్రాలు ఎలా ఏర్పడ్డాయి? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.



| S.No. | Name of the District | Name of the Mandal | Name of the Village | Sy.No. & Sub-Division (If any) | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent (Sq.Yards) | State Government/ Central Government |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 15 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 22/AA/2 | - | - | 3267 (0-27) | Sarkari - State Government |
| 16 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 23 | - | - | 14278 (002-38) | Sarkari - State Government |
| 17 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/1 | - | - | 146168 (30-08) | Stadium - State Government |
| 18 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/2/A | - | - | 9680 (2-00) | Poramboke - State Government |
| 19 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/3 | - | - | 24200 (5-00) | Poramboke - State Government |
| 20 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 154759 (31-39) | Gairan - State Government |
| 21 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28/1 | - | - | 24200 (5-00) | Pacific Hospital - State Government |
| 22 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 38 | - | - | 178959 (26-39) | Gairan (22-22) - State Government Customs Dept (3-00) - Central Government CGG (1-17) - Central Government |
| 23 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 158 | - | - | 121 (0-01) | Sarkari - State Government |
| 24 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 161 | - | - | 3267 (00-27) | Khabarastan - State Government |

DC & TAHSILDAR SERILINGAMPALLY MANDAL
Deputy Collector & Tahsildar Seri Lingampally Mandal Ranga Reddy District.
REVENUE DIVISIONAL OFFICER RAJENDRANAGAR DIVISION
ADDL. COLLECTOR (Rev.) RANGAREDDY DISTRICT
COLLECTOR RANGAREDDY DISTRICT

**పత్రాలు చట్టబద్ధమైనవైతే వాటి ఆధారాలు ప్రజల ముందుంచాలి.**

పత్రాల్లో అవకతవకలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కానీ ప్రభుత్వ భూమి విషయంలో ఇంతటి అనుమానాలు వ్యక్తమవుతున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అన్నదే ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న.

## ఖాజాగూడలో ప్రభుత్వ భూమిపై పత్రాల

# మాయాజాలమా..?

**Sale Deedకు ఆధారం ఏమిటి?**

ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రైవేట్ వ్యక్తులు హక్కులు కలిగి ఉన్నట్లు చూపించే పత్రాలు ఉన్నాయా? ఉంటే వాటి మూలం ఏమిటి? ఆ పత్రాల్లో పేర్కొన్న పూర్వపు హక్కుదారు ఎవరు? ఆయనకు ఆ భూమిపై హక్కు ఎలా వచ్చింది?

ప్రభుత్వ రికార్డుల్లో ఒక విధంగా.. ప్రైవేట్ పత్రాల్లో మరో విధంగా భూమి వివరాలు ఉంటే అసలు నిజం ఏది?

ఇదే ఇప్పుడు అధికారుల ముందున్న కీలక ప్రశ్న.

**Agreemen తో హక్కులు సృష్టించే ప్రయత్నమా?**

భూమిపై హక్కును చూపించేందుకు ఉపయోగించినట్లు చెబుతున్న చాస్త్రతీవవఎవత్ల విషయంలోనూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**Agreement ఎప్పుడు జరిగింది?**

ఎవరి మధ్య జరిగింది?

ఏ సర్వే నంబర్, ఎంత విస్తీర్ణం అందులో పేర్కొన్నారు?

ఆ భూమిపై విక్రయించే వ్యక్తికి అసలు హక్కు ఉందా?

రిజిస్ట్రేషన్‌కు ముందు రెవెన్యూ రికార్డులను పరిశీలించారా?

ఈ ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సిన అవసరం ఉంది.

పత్రాలు నిజమైతే బయటపెట్టండి.. నకిలీవైతే చర్యలు తీసుకోండి

ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. పత్రాలు నకిలీవని తేల్చడం అధికారుల లేదా దర్యాప్తు సంస్థల పని. అందువల్ల అనుమానాస్పదంగా కనిపిస్తున్న ాఘశ్రీవ ణవవస, చాస్త్రతీవవఎవత్లను సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**LRS.. నిర్మాణ అనుమతులు.. పత్రాల పరిశీలన జరిగిందా?**

భూమికి సంబంధించిన ాాా ప్రక్రియ, భూ వినియోగం, నిర్మాణ అనుమతులు వంటి అంశాలపై కూడా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ూ-ఫ్రాూూ వ్యవస్థలో ాబతీజవఎ చీబఎఎవతీ ఆధారంగా ాఖఅస ఖంవ ×అటశీతీఎ్‌ఱశీఅను పరిశీలించే సదుపాయం కూడా ఉంది.

అయితే సర్వే నంబర్ 27/1కు సంబంధించిన పత్రాలు పరిశీలించినప్పుడు భూమి స్వభావం, యాజమాన్య హక్కులు, నిర్మాణ అనుమతులు పరస్పరం సరిపోతున్నాయా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**అధికారుల మౌనం.. మరిన్ని అనుమానాలకు తావిస్తోంది**



ఒకవైపు ప్రభుత్వ భూమి అన్న అంశం.. మరోవైపు ప్రైవేట్ హక్కులను చూపించే పత్రాలు.. ఇంకోవైపు నిర్మాణం..

ఇన్ని ప్రశ్నలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ హక్కు ఎవరు కల్పించారు?

Sale Deedకు మూల పత్రం ఏమిటి?

Agreement ఎవరి ఆధారంగా జరిగింది?

పత్రాలను ధృవీకరించిన అధికారులు ఎవరు?

LRS ప్రక్రియలో ఏ పత్రాలు సమర్పించారు?

నిర్మాణ అనుమతికి ఏ ఆధారాలు చూపించారు?

ప్రభుత్వ భూమి అయితే ఇప్పటివరకు చర్యలు ఎందుకు లేవు?, ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాల్సిందే.

ఉన్నతాధికారులు స్పందించాలి

ఈ వ్యవహారంపై రెవెన్యూ, GHMC, టౌన్ ప్లానింగ్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి అయితే కాపాడాల్సిన బాధ్యత అధికారులదే.

పత్రాలు చట్టబద్ధమైనవైతే వాటిని నిరూపించాల్సిన బాధ్యత సంబంధితులదే.

పత్రాలు నకిలీవని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత దర్యాప్తు సంస్థలదే.

అయితే ఈ మొత్తం వ్యవహారంలో అధికారుల మౌనం మాత్రం ఎందుకు?

ఖాజాగూడ సర్వే నం.27/1పై పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చే వరకు ఈ వ్యవహారంపై ప్రశ్నలు కొనసాగుతూనే ఉంటాయి.

తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...

# అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా

**చిలుకూరు సెప్టెంబర్ 03 ( క్రైమ్ మిర్రర్):** చిలుకూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే చర్యలు చేపట్టామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్నాయని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిత వెంకన్న, ఎడవల్లి పుల్లారావు, హనుమంతరావు, వెంకటయ్య , బుడిగం లింగయ్య, రాయబారం వెంకటేశ్వర్లు, షేక్ హస్నా, బానోతు కృష్ణ, పులగం లక్ష్మీనారాయణ, భాస్కర్, విజయ్, లక్ష్మీనారాయణ, చిరంజీవి, మణికంఠ, సతీష్, సైదిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఇస్నాపూర్ కార్మికుల హక్కుల కోసం సిఐటీయు పోరుబాట

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 03:** ఇస్నాపూర్ మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, పటాన్‌చెరు, దౌల్తాబాద్ ఆర్‌అండ్‌బీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టి విస్తరణ పనులు ప్రారంభించాలని సిఐటియు, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ రెండు సమస్యలపై బుధవారం వేర్వేరు ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం అందుతున్న రూ.13,600 వేతనం పెరిగిన నిత్యావసర ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచడంతో పాటు ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నుంచి కార్మికులకు యూనిఫాంలు అందించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. యూనిఫాంలు ఆరు నెలలుగా టైలర్ షాపుల్లోనే ఉన్నాయని, మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు ఏడాదిన్నర అవుతున్నా రెయిన్‌కోట్లు అందించకపోవడం సరికాదన్నారు. మున్సిపాలిటీలో అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, డ్రైవర్లు, శానిటేషన్ కార్మికులు కలిపి సుమారు 100 మంది పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎం. సుమలత శ్రీకాంత్, డీఈ నరసింహారాజుకు వినతిపత్రం అందజేశారు.

**బచ్చిగూడెం చౌరస్తా దర్గా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**

అదే విధంగా ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చిగూడెం చౌరస్తా దర్గా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పటాన్‌చెరు--ఇంద్రేశం--దౌల్తాబాద్ ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతులు, విస్తరణ కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పటాన్‌చెరు డివిజన్ కార్యదర్శి బి. నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యుడు పి. పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఇంద్రేశం ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రధాన రహదారి అధ్వానంగా మారిందన్నారు. రింగ్ రోడ్డు నుంచి పెద్దకంజర్ల, శివానగర్ చౌరస్తా వైపు పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కంకర, ఇసుక, స్టీల్ తదితర సామగ్రితో పరిమితికి మించి ఓవర్‌లోడ్ వాహనాలు ప్రయాణించడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. రోడ్డు పునర్నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బి. జయరాం, మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేశం, సంతోష్, రాజు, మానయ్య, బాల్‌రాజ్, పోచయ్య, మారుతి, సుదర్శన్, కవితతో పాటు సీపీఎం నాయకులు సత్తిబాబు, శిస్తు సురేష్ కుమార్, నల్లగండ్ల రాజు, ప్రదీప్, గంగాధర్, బుచ్చిరెడ్డి, రామచందర్, సతీష్, నగేష్, శివరాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ యోజనతో కులవృత్తులకు ప్రోత్సాహం: బీజేపీ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ప్రయోజనం పొందిన కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్‌కు చెందిన అంబటి శాంతమ్మను స్థానిక బీజేపీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, నైపుణ్యాభివృద్ధికి శిక్షణ అందించి వారి వృత్తుల్లో మరింత రాణించేలా ప్రోత్సహించడమే విశ్వకర్మ యోజన లక్ష్యమన్నారు. శిక్షణతో పాటు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించే ఈ పథకాన్ని కల్వకుర్తి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండోజు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నాయకులు వాకిటి శ్రీకాంత్, ఎస్ఆర్ఎస్ రవి, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌కు పాత బస్సు సర్వీస్ పునరుద్ధరించాలి

**డిపో మేనేజర్‌కు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నుంచి బొమ్మరాజుపల్లి మీదుగా వెల్జాల్ వరకు గతంలో నడిచిన పాత బస్సు సర్వీస్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ షాలినిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ.. గతంలో ఈ మార్గంలో బస్సు సర్వీస్ నిరంతరం నడవడంతో బొమ్మరాజుపల్లి, వెల్జాల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, నిత్య ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేదన్నారు. కొన్ని కారణాల వల్ల సర్వీస్ నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాత బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని ఆయన కోరారు. దీనిపై డిపో మేనేజర్ షాలిని సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి త్వరలోనే బస్సు సర్వీస్ పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అజయ్ కౌండిన్య, ఎస్. ప్రవీణ్ చారి తదితరులు ఉన్నారు.



# నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించే నా ఆలోచన

- పది సంవత్సరాలపాటు బీఆర్ఎస్ పైన పోరాటం చేసిన నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగాలనేది నా ఉద్దేశం
- నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగొద్దు
- ఎవరికి ఏం పదవులు ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది
- మా నాయకుడు రాహుల్ గాంధీ పై నమ్మకం ఉంది ఆయన ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటా
- కొండ సురేఖ అంశం అధిష్టానం దగ్గర ఉంది. అధిష్టానం నిర్ణయమే ఫైనల్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్గ మా సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రోడ్ల అభివృద్ధి చేసుకుంటున్నాం
- త్రిబుల్ ఆర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎక్కువ నష్టపరిహారం చెల్లించేలా చొరవ తీసుకున్నా
- రోడ్ల అభివృద్ధికి గ్రామస్థులు,మీడియా మిత్రులు జర్నలిస్టులు అన్ని శాఖల అధికారులు సహకరించాలి
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం, నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో 76.20 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్న రోడ్లకు శంకుస్థాపన చేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ నుండి చల్మెడ (వయా సర్వేల్, లింగం వారి గూడెం, సాయిగోని బావి) వరకు 32.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే డబుల్ రోడ్డు అభివృద్ధి పనులకు,నారాయణపూర్ నుండి సర్వేల్ వరకు (5 కిలోమీటర్లు) 11 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న రోడ్డు నిర్మాణ పనులకు,, సర్వేల్ నుండి మునుగోడు మండలం పలివెల(వయా మల్లారెడ్డిగూడెం) వరకు 32.30 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. గ్రామాల నుండి గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ కూడా 3.75 మీటర్ల వెడల్పుతో ఉండేవని రవాణా సౌకర్యాలు మెరుగై ప్రతి గ్రామంలోకి కార్లు బైకులు బస్సులు వస్తున్న నేపథ్యంలో ఆ రోడ్లని 5.5 మీటర్ల వెడల్పు చేయాలనే ఆలోచనను తానే ప్రభుత్వానికి విన్నవించడంతో ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించడంతో మునుగోడు నియోజకవర్గం లో 5.5 మీటర్ల వెడల్పుతో రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు... రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మా సోదరుడు ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం వల్లే ఈ రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. రోడ్లను అభివృద్ధి చేసే సందర్భంలో ఆయా గ్రామాల గ్రామస్తుల తో పాటు అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా జర్నలిస్టులు మీడియా మిత్రులు



సహకరించాలని కోరారు.. మంత్రివర్గ విస్తరణ అంశం మంత్రి పదవి ఇ చ్చే అంశం అధిష్టానం చేతిలో ఉందని అధిష్టానం ఏది చెబితే అది ఫైనల్ అని మా నాయకుడు రాహుల్ గాంధీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.. కొండా సురేఖ అంశం కూడా అధిష్టానం చేతిలో ఉందని అధిష్టానం ఏది చెప్తే అది ఫైనలన్నారు... తాను ఎక్కడ మాట్లాడినా కూడా 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పై కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరుగొద్దనేది నా ఆలోచన అని, కష్టపడ్డ కార్యకర్తలకు ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, సర్పంచ్లు చిలక రాజు చందన రాజు, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు ప్రభుత్వమే చెల్లిస్తుంది: పొన్నం ప్రభాకర్

**బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మెమోరండం అందజేసిన రాష్ట్ర నాయకులు**

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి.**

**క్రైమ్ మిర్రర్,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులకు సంబంధించిన ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి, వృత్తిదారులపై విద్యుత్ బిల్లుల భారం మోపకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి రాష్ట్ర కో-కన్వీనర్ పాతనబోయిన సంతోష్ కుమార్ రజక , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న, రాష్ట్ర నాయకులు వేములవాడ రాజేష్, హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు సిహెచ్. బాలకృష్ణ , హైద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల అర్జున్ మెమోరండం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండున్నర సంవత్సరాలుగా ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో రజక వృత్తిదారులకు వేల రూపాయల బిల్లులు పేరుకుపోయాయని రాష్ట్ర కో కన్వీనర్ పాతనబోయిన సంతోష్ కుమార్ రజక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో పాటు, మరికొన్ని చోట్ల విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. వృత్తిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, విద్యుత్ కనెక్షన్లు తొలగించకుండా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు.దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, రజక వృత్తిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉచిత విద్యుత్‌కు సంబంధించిన బకాయిలను ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. కనెక్షన్లు తొలగించినా లేదా బిల్లులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేసినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.మంత్రి హామీతో రజక వృత్తిదారుల సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని టీఆర్ఆర్ఎస్ నాయకులు వ్యక్తం చేశారు.



# ప్రజల ప్రాణాలు హరిస్తున్న కంపెనీల పై చర్యలేవి

- విషాన్ని చిమ్మే కంపెనీలతో అధికారులు, అధినేతల కుమ్మక్కు
- బలిపీఠంపై అంతమ్మగూడెం , దోతిగూడెం గ్రామ ప్రజలు
- కెమికల్ పరిశ్రమలను వెంటనే తొలగించాలి
- ఇంతకాలం నష్టపోయిన రైతాంగానికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలి
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో గ్రామ రైతులకు, ప్రజలకు అవకాశం కల్పించాలి
- పరిశ్రమల వల్ల నష్టపోతున్న రైతులను గుర్తించడం కోసం రీ సర్వే చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,క్రైమ్ మిర్రర్:** అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లో ఉన్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తొలగించి స్థానిక రైతులు, ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పరిశ్రమలవల్ల ఇంతకాలం నష్టపోయిన రైతాంగానికి తక్షణం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గురువారం పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం గ్రామంలోని కెమికల్ పరిశ్రమల వల్ల ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలతో సీపీఎం ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలకు తెలుసుకున్న అనంతరం జహంగీర్ మాట్లాడుతూ ఈ రసాయన పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు క్యాన్సర్, చర్మ వ్యాధులు, కిడ్నీ సంబంధిత సమస్యలు మరియు ఇతర తీవ్రమైన ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ కాలుష్యంతో వ్యవసాయ భూములు కూడా పెద్ద ఎత్తున దెబ్బతింటున్నాయని తెలిపారు. విష జలాలు భూమిలోకి చేరి ఆ నీళ్ల ద్వారా రైతులు పండించే ప్రతి పంటకూ తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ పరిశ్రమల వల్ల కేవలం సాధారణ రైతులే కాకుండా, పాడి రైతులు, కూరగాయలు, పండ్ల తోటల రైతులు, అలాగే గీత కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోతూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రజల, రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ కెమికల్ పరిశ్రమలను ఇక్కడి నుంచి వెంటనే ఎత్తివేయాలని, కాలుష్య కారక రసాయన సంస్థలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం పొల్యూషన్, రైతుల నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం వేసిన కమిటీలో గ్రామ రైతులకు ప్రజలకు అవకాశం కల్పించాలని, పరిశ్రమల వల్ల నష్టపోతున్న రైతుల గుర్తించడం కోసం రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా రక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని జహంగీర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిల్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి, గ్రామ రైతులు ప్రజలు జి. దామోదర్ రెడ్డి, కే. మహేష్ , ఆర్. బాల్ రెడ్డి, ఆర్ .లింగయ్య, వి. పకీర్, ఆరు శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, అంతమ్మ, ప్రభ, జంగమ్మ, వరలక్ష్మి, లావణ్య, ముత్తమ్మ, రాములమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- బీఆర్ఎస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగరమేష్.
- ప్రధాన రహదారి పై ధర్నా,రాస్తారోకో
- భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు,ట్రాఫిక్ కు అంతరాయం.



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసింది పూర్తిగా శూన్యమని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగరమేష్ ఆరోపించారు. గురువారం మండలంలోని మల్లూరు గ్రామంలో బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం బూర్గం పహాడ్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ ధర్నా ను రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా బాడిశ నాగరమేష్ మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎవరూ సంతోషంగా లేరని అన్ని రంగాల ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇప్పటి ప్రభుత్వం తుంగలో తొక్కి ఒక్కో సంక్షేమ పథకాన్ని తూట్లు పొడుస్తూ ముందుకు వెళ్తుందని ఎన్నికల ముందు మా ప్రభుత్వం వొచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందనిఅన్నారు.రెండులక్షల రుణమాఫీ,రైతు భరోసా అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకుందని ధాన్యానికి క్వింటాల్ కు రూ, 500 బోనస్ ఇస్తామని చెప్పి అయిదు రకాల మాత్రమే ఇస్తున్నారని,యూరియా,డిఏపి ఎరువులు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారని,రైతు భీమా పథకాన్ని కూడా నిలిపివేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు.మహిళలకు 2500, రూ,500 రూపాయలకి సిలిండర్ ,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నింస్తు గంటకు పైగా రహదారి పై బైఠాయించడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,జిల్లా నాయకులు కుర్బాన్ ఆలీ,పూజరి శ్రీనివాస్,కర్రి శ్యామ్ బాబు,సిద్ధం శెట్టి లక్ష్మణ్ రావు,దంతాలపల్లి నరేందర్,గాదె శ్రీను,మూగల రమేష్,అయూబ్ గ్రామకమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్,సోయం ఈశ్వర్,రూప భద్రయ్య,పండా శ్రీను,మునిగేలా సాంబూల్,పొదెం రాంబాబు,చింతా చందర్ రావు,కొప్పుల మాణిక్యం,కొమరం పుల్లారావు,ముసలయ్య బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పబ్బోజు సత్యనారాయణ, మంచాల నాగేందర్, నిమ్మగడ్డ ప్రవీణ్, యాకన్న, సుంకోజు ప్రశాంత్, ఓదెల సుధీర్, కొమరం చంటి,మేకల పుల్లారావు, చింత గోపాల్,రఘు, చిట్టిబాబు, గోడుగునరేష్, చంద్రకాంత్ పురుషోత్తం ,గుండారపు రమేష్,మండల సంతోష్, ఇందారపు రమేష్, మునిగేలా మహేష్, దామోదర్, రాంబాబు రెహమత్, జగన్ తొలెం బాలకృష్ణ,నజ్జు పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు




# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. అనంతరం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని వైద్య సహాయాలు అందించాలని వైద్యులకు సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల విద్యాధికారి చంప్లా నాయక్ అందించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే స్వీకరించారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన అంశాలపై వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేలా సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తాండ్ర సమీపంలో 10 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## ఓమిని కారులో తరలిస్తుండగా పట్టుకున్న అధికారులు.. డ్రైవర్‌పై కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలం తాండ్ర గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. గురువారం సిలోని బావి తాండ నుంచి ఓమిని కారులో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వాహనాన్ని తనిఖీ చేసి, అందులో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓమిని కారును కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం లేదా ఇతర అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



## గణేష్ ఉత్సవాలకు సైబరాబాద్ సన్నద్ధం....

**54 నిమజ్జన ప్రాంతాల్లో పకడ్బందీ ఏర్పాట్లు...**



**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** గణేష్ ఉత్సవం--2026ను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణపై సైబరాబాద్‌లో ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డా.జి. సృజన ఐఏఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సీఎంసీ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. సైబరాబాద్ పరిధిలోని 54 గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, క్రేన్ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, లైటింగ్, బారికేడింగ్, రహదారులపై గుంతల పూడ్చివేత, భద్రతా చర్యలు, అత్యవసర సేవల సన్నద్ధతపై అధికారులు చర్చించారు. అదేవిధంగా నిమజ్జన ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, రద్దీ నియంత్రణ, లైన్ డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి, ఉత్సవాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీర్లు, ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన కుటుంబానికి కాంగ్రెస్ నేత బలరాం యాదవ్ చేయూత....

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్ :** శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి అనారోగ్యంతో, బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో వారి అంత్యక్రియలు, కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబ ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.15,000/- నగదును ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటానని, కష్టకాలంలో ఆదుకోవడం తన బాధ్యత అని ఈ సందర్భంగా బలరాం యాదవ్ పేర్కొన్నారు.



# అంగన్‌వాడీ నియామకాల్లో ఇంటర్వ్యూ ఎందుకు?

**- ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో మెరిట్**

**- అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూ అవసరమెంత?**

**- పారదర్శకతపై అభ్యర్థుల ప్రశ్నలు**

**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలో పారదర్శకత, మెరిట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న వేళ.. అంగన్‌వాడీ పోస్టుల భర్తీలో ఇంటర్వ్యూ విధానంపై అభ్యర్థుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలకు రాత పరీక్షలు, మెరిట్, ర్యాంకింగ్ వంటి విధానాల ద్వారా ఎంపిక జరుగుతుండగా.. అంగన్‌వాడీ వంటి పోస్టులకు ఇంటర్వ్యూ ద్వారా అదనపు మార్కులు కేటాయించాల్సిన అవసరం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### మార్కుల కేటాయింపుపై స్పష్టత ఏది?

ఇంటర్వ్యూ విధానం అమలు చేస్తే.. అభ్యర్థుల ప్రతిభను ఏ ప్రాతిపదికన అంచనా వేస్తారనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారు. ఇంటర్వ్యూకు ఎన్ని మార్కులు కేటాయిస్తారు? ఎలాంటి ప్రమాణాలతో మార్కులు ఇస్తారు? ఇంటర్వ్యూ బోర్డులో ఎవరు ఉంటారు? అభ్యర్థులకు కేటాయించిన మార్కులను వెల్లడిస్తారా? వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

### రాజకీయ జోక్యానికి అవకాశం లేకుండా చూడాలి

ఇంటర్వ్యూ ప్రక్రియలో వ్యక్తిగత ప్రభావాలు, సిఫార్సులు లేదా రాజకీయ జోక్యానికి అవకాశం ఉండకూడదని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ప్రభావవంతమైన వ్యక్తుల ప్రమేయం ఉంటుందనే అనుమానాలు తలెత్తకుండా నియామక ప్రక్రియను పూర్తిగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని కోరుతున్నారు.

### వీడియో రికార్డింగ్.. మార్కుల వెల్లడి

ఇంటర్వ్యూలను వీడియో రికార్డు చేయడం, ప్రతి అభ్యర్థికి ఇచ్చిన మార్కులను ప్రకటించడం, ఎంపికకు సంబంధించిన పూర్తి ప్రమాణాలను ముందుగానే వెల్లడించడం వంటి చర్యలు తీసుకుంటే అనుమానాలకు తావు ఉండదని అభ్యర్థులు అంటున్నారు. ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వచ్చినప్పుడు వాటిని పరిశీలించేందుకు




ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నారు.

### అర్హతే ప్రాతిపదిక కావాలి..

అంగన్‌వాడీ ఉద్యోగం కోసం పోటీ పడుతున్న మహిళా అభ్యర్థులకు ఎవరి సిఫార్సు, రాజకీయ పలుకుబడి లేదా ఆర్థిక ప్రభావం కాకుండా.. కేవలం అర్హత, మెరిట్ ఆధారంగానే అవకాశం కల్పించాలని డిమాండ్ వినిపిస్తోంది. "ఇంటర్వ్యూ ఉంటే.. దాని ప్రమాణాలు బహిరంగంగా ఉండాలి. మార్కుల కేటాయింపులో పూర్తి పారదర్శకత ఉండాలి. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించాలి" అని అభ్యర్థులు కోరుతున్నారు. అంతిమంగా.. అంగన్‌వాడీ నియామకాల్లో ఇంటర్వ్యూ విధానం కొనసాగించాలా? కొనసాగిస్తే దాని ప్రమాణాలు ఏమిటి? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వెయ్యి రోజులైనా హామీలు అమలు కాలేదు

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోస పట్టదా?**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ధ్వజం.. రైతు సదస్సులతో నిరసన**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మండల, నియోజకవర్గ కేంద్రాల్లో రైతు సదస్సులు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలులో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని, రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా రైతు కుటుంబాలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో 66 లక్షల కుటుంబాలకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందని, రైతు కుటుంబానికి భరోసా కల్పించేలా రైతుబీమా పథకాన్ని అమలు చేసిందని నాయకులు తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఇతర హామీలను నిర్దేశించిన గడువులో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరించడమే రైతు సదస్సుల ప్రధాన ఉద్దేశమన్నారు. రైతులను మోసం చేసే ఏ ప్రభుత్వం కూడా ఎక్కువకాలం మనుగడ సాగించదని నాయకులు వ్యాఖ్యానించారు. రైతులు, ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు సదస్సుకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షుడు పుట్టారాంరెడ్డి మాజీ జెడ్పిటిసి విజితారెడ్డి, జోగయ్య, రాజు, ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

**క్రైమ్ మిర్రర్, మాదాపూర్:** మాదాపూర్ శిల్పారామం వేదికగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నేడు ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు శిల్పారామం ప్రత్యేక అధికారి జి. కిషన్ రావు, ఐఏఎస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జన్మాష్టమి వేడుకల్లో చిన్నారులు చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలో సందడి చేయనున్నారు. సంప్రదాయ కోలాటాలు, డోల్ తాషా డ్రమ్స్ విన్యాసాలతో పాటు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి. సాయంత్రం శిల్పారామం మెయిన్ లాన్ నుంచి కళాకారులు కోలాటాలు, నృత్యాలతో ర్యాలీగా బయలుదేరి బృందావనం వరకు చేరుకోనున్నారు. అక్కడ ప్రత్యేక కార్యక్రమాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలను నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చిన్నారుల వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ కృష్ణాష్టమి వేడుకలను కుటుంబ సమేతంగా వీక్షించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరారు.

# కృష్ణాష్టమి, బోనాల పండుగలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని కృష్ణాష్టమి, బోనాల పండుగల సందర్భంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పండుగలు రెండు మూడు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో మంచినీటి సమస్య, విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలను ఆనందంగా జరుపుకునేలా మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శీను, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాస శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జయరాపు రామకృష్ణ, సీనియర్ నాయకుడు కంచర్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో సంక్షేమానికి పెద్దపీట: కాటా సుధారాణి

- అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ 1000 రోజుల వేడుకలు
- కాంగ్రెస్ సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారు
- 22ఏ భూముల సమస్యపై ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది
- ధర్నాల్లో నిజమైన బాధితుల కంటే భూకబ్జాదారులే ఎక్కువ
- తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు
- ప్రజల కోసం అత్యధిక సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 1000 రోజుల ప్రజాపాలనపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- బీఆర్ఎస్ ధర్నాలు రాజకీయ లబ్ధి కోసమే: సుధారాణి



**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 03:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన 1000 రోజుల వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా కాటా సుధారాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు, 15.46 లక్షల రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా నిరుపేద రోగులకు రూ.2,527 కోట్ల సాయం అందించామని తెలిపారు. 22ఏ జాబితాలోని భూములు చిన్నపాటి సాంకేతిక తప్పిదాల కారణంగా నిషేధిత భూముల జాబితాలోకి వెళ్లాయని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సరికాదని అన్నారు. ధర్నాల్లో నిజమైన బాధితుల కంటే గతంలో భూ ఆక్రమణలకు పాల్పడిన వారే ఎక్కువగా ఉన్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ప్రజల కోసం అత్యధిక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సుధారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, బీరంగూడ మల్లికార్జున స్వామీ దేవస్థాన కమిటీ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, మాజీ ఎంపిటిసి దేవానంద్, బండి రమేష్ యాదవ్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


- అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 22 ఏ నిషేధిత జాబితా ఎవరి కోసం అని ప్రశ్న
- నిషేదిత జాబితా లో ఉన్న భూముల వ్యతిరేకంగా మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో సమావేశం



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఏమి ఒరగబెట్టిందని వెయ్యి రోజుల పాలన గురించి గొప్పలు చెప్పుకుంటున్నారని మల్కాజ్గిరి నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. వెయ్యి రోజుల పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న నివాసితులు మరియు జయగ లక్ష్మీనరసింహస్వామి నగర్ కాలనీలో ఉన్న ఎండోమెంట్ భూముల నివాసితులు మల్లికార్జున నగర్ యుఏఎల్సి లో ఉన్న నివాసితులతో గురువారం మల్లికార్జున నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్లో గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున నగర్ లో నివాసముంటున్న యు ఎల్ సి సమస్య పరిష్కారానికి 118 జీవో ప్రకారం త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు. అలాగే జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ ఆలయ భూములలో నివాసముంటున్న నివాసితులకు త్వరలో విముక్తి కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. గౌతమ్ నగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద త్వరలో ఆర్ యు బి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అలాగే మల్కాజిగిరి నియోజకవర్గం లో ఉన్న 22 ఏ నిషేధిత జాబితా ను తొలగించడానికి ఉన్నతాధికారులతో మాట్లాడి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కి కలిసి వినతిపత్రం సైతం సమర్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం బీ సి ఛైర్మెన్ నందికంటి శ్రీధర్, మాజీ హుడా ఛైర్మెన్ వీరేశం యాదవ్, విజయప్రసాద్ రెడ్డి, వెంకటయ్య, గోపాలరెడ్డి, అచ్యుతరావు, వాసంశెట్టి శ్రీనివాస్, రాముయాదవ్, బైరు అనిల్, మాశెట్టి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి..

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.**



**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగందన గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ విద్యుత్ దీపాలను బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా గ్రామాలలో తమ సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత మూడు నెలల క్రితం లింగధన గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశామని అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇంకో ఐమాక్స్ లైట్లు ఏర్పాటుచేశామన్నారు. హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగందన సర్పంచ్ నాగిల్ల వెంకట్, కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్, కేశంపేట సర్పంచ్ బుజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, సుందరపూర్ సర్పంచ్ భారతి రవీందర్, తూర్పుగడ్డ తండ సర్పంచ్ థౌర్య నాయక్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, యారం శేఖర్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, క్రిష్ణయ్య, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, శివ యాదవ్, సుదర్శన్ గుప్త, లావణ్య తిరుపతి రెడ్డి, తండ్రా నరేందర్ రెడ్డి, రాజు నాయక్, నాయకులు బద్రు నాయక్, నాగరాజు, పల్లటి క్రిష్ణయ్య, జగన్ రెడ్డి, మల్లేష్, తుకారాం, మురళి, క్రిష్ణ, సాయిరాం, అబిశ్రీను, సినయ్య అబ్బీ రవి, అనిల్ రాజు, యాదగిరి, శ్రీనివాస్, శశి, శేఖర్, గ్రామస్థులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఇబ్బందులు తీర్చడమే లక్ష్యం..

**మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్.**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):**ప్రజల ఇబ్బందులు తీర్చడమే తమ లక్ష్యం అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలో చల్లపల్లి గ్రామంలో కోట మైసమ్మ దేవాలయం నుంచి హనుమాన్ దేవాలయం వరకు మట్టి రోడ్డు నిర్మాణ పనులను తన సొంత నిధులతో గ్రామస్తుల సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలకు వెళ్లే భక్తులతో పాటు గ్రామస్థులు రాకపోకల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మట్టిని పోసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింగరావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, ఎన్ఆర్ఐ నాయకులు గోగు వెంకట నారాయణరెడ్డి, సర్పంచులు హరి శేఖర్, వేణుగోపాల్ చారి, భాస్కర్ నాయక్, రమేష్ యాదవ్, ధనలక్ష్మి రామకృష్ణ, మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్ యాదవ్, నవీన్ కుమార్, తిర్మల్రెడ్డి శ్రీనివాస్, బీరప్ప, జగన్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాటు రామకృష్ణ, నాగేష్, రాజశేఖర్, శ్రీను, దర్శన్, జె.శ్రీను, అంజయ్య, చెన్నయ్య, నరసింహా, మహేష్, చంటి, బాబు యాదవ్, యాదగిరి యాదవ్, నరేష్ యాదవ్, కుమ్మరి వెంకటేష్, బి. కృష్ణయ్య, రవి నాయక్, సాజిద్, గోపాల్, బైకని శేఖర్, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కార్తీక్, గోపి రాము, షకీల్, సలీం, కృష్ణ యాదవ్, యాదగిరి, మంగలి మహేష్, రాజు, యాదగిరి, శివ, అసిఫ్, గణేష్ గౌడ్, చుక్క శ్రీను, హరీష్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో బాలకృష్ణుడి సందడి..!!

- కృష్ణుడు, రాధ, గోపికల వేషాల్లో చిన్నారుల సందడి
- ఉట్టి కొట్టేందుకు యువత ఉత్సాహం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- కృష్ణలీలల వేడుకలకు సిద్ధమైన పలు గ్రామాలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో సందడి నెలకొంది. శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామాల ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద ఉట్టిలను ఏర్పాటు చేసి చిన్నారులు, యువకులు ఉత్సాహంగా పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉట్టిలో పాలు, పెరుగు, వెన్న తదితరాలను ఉంచి దానిని కొట్టే కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బాలకృష్ణుడి చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ నిర్వహించే ఈ ఉట్టి వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

### కృష్ణుడు గోపికలుగా చిన్నారుల సందడి..

వేడుకల్లో భాగంగా చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అందంగా అలంకరించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. నెమలిపింఛం, వేణువు, పట్టు వస్త్రాలు, కిరీటాలతో బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారులు సందడి చేయనుండగా.. గోపికల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. చిన్నారుల వేషధారణతో పాటు కృష్ణుడి జీవిత విశేషాలను తెలిపే పాటలు, నృత్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పండుగ వాతావరణం నెలకొననుంది.

### సంప్రదాయానికి ప్రతీకగా ఉట్టి వేడుకలు..!!



కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే ఉట్టి వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఆలయాలు, గ్రామ కూడళ్ల వద్ద ఉట్టి ఏర్పాటు చేసి యువత ఉత్సాహంగా పాల్గొనడం, చిన్నారులు కృష్ణుడి వేషధారణలో సందడి చేయడం పండుగకు ప్రత్యేక శోభను తీసుకురానుంది. పండుగను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించనున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలను సందర్శించి శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

### పండుగకు సిద్ధమైన గ్రామాలు..!!

జిల్లాలోని పలు గ్రామాల్లో ఇప్పటికే ఆలయాలు, వీధులను అలంకరించడంతో పాటు ఉట్టి కార్యక్రమాల కోసం ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. చిన్నారుల కోసం వేషధారణ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారుల ముద్దుముద్దు చేష్టలు.. ఉట్టి కొట్టే వేడుకల్లో యువత ఉత్సాహం.. భక్తుల కృష్ణనామస్మరణతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కృష్ణాష్టమి వేడుకలు కన్నులపండువగా సాగనున్నాయి.

# పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం


**రైతులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వేముల వీరేశం**

**పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని స్వయం సమృద్ధిగా మారుస్తాం**

**విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన విజయ డైరీ పాల శీతలీకరణ కేంద్రమును నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ డెయిరీని లాభసాటిగా మలచి రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం స్పష్టం చేశారు. స్థానిక ప్రాంతంపై ఉన్న మమకారంతోనే నియోజకవర్గంలో విజయ చిల్లింగ్ సెంటర్ మరియు పాల సిద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రోజువారీగా 19,800 లీటర్లుగా ఉన్న పాల సేకరణను 20,000 లీటర్లకు పెంచేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో చిట్యాల హైస్కూల్‌ను ఆధునీకరించి, విద్యార్థులకు అల్పాహారం, భోజనం, ప్రత్యేక ట్యూషన్లు కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి ప్రాజెక్టుల ద్వారా ఈ ఏడాది డిసెంబర్ నాటికి భూములకు నీరందించేలా పనులు వేగవంతం చేశామని, మంత్రుల సహకారంతో బస్వాపూర్ నుండి కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంతకు ముందు డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలు మరియు పాల ఉత్పత్తుల పరిశ్రమను మరింత పటిష్టం చేసేందుకు, పాడి రైతన్నలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో పాల వినియోగం రోజుకు సుమారు 60 లక్షల లీటర్లు ఉండగా, ఉత్పత్తి కేవలం 20 లక్షల లీటర్ల లోపే ఉందని, ఈ లోటును పూడ్చడానికి ఇతర రాష్ట్రాల నుండి పాలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని ఆయన తెలిపారు. గుజరాత్ లోని అముల్ సంస్థ స్ఫూర్తితో తెలంగాణను కూడా స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో 5,000 లీటర్ల సామర్థ్యంతో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ఏర్పాటు చేయగా, త్వరలో ఆలేర్, మిర్యాలగూడ, గరిడేపల్లి ప్రాంతాలలో కొత్త యూనిట్లు రానున్నాయని వెల్లడించారు. రైతులను ఆర్థికంగా ఆదుకోవడంలో విజయ ఫెడరేషన్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, లీటర్ ఆవు పాలకు టోటల్ సాలిడ్స్ ఆధారంగా రూ. 340 మరియు బర్రె పాలకు రూ. 914 వరకు చెల్లిస్తున్నామని, ఇది దేశంలోని ఇతర కోఆపరేటివ్ రంగాలతో పోలిస్తే అత్యధిక రేటని ఆయన స్పష్టం చేశారు. పాడి ఆవులు మరియు బర్రెలు కొనుగోలు చేయడానికి బ్యాంకులతో పాటు 30% సబ్సిడీ అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, అలాగే పాడి పశువులకు ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేస్తున్నామని తెలిపారు. మార్కెట్ భరోసా కల్పించేందుకు ప్రభుత్వమే అంగన్‌వాడీ కేంద్రాలు మరియు గురుకుల పాఠశాలలకు రోజూ సుమారు 60,000 లీటర్ల పాలను కొనుగోలు చేసి పంపిణీ చేస్తోందన్నారు. యాదగిరిగుట్ట ఆలయ ప్రసాదం అయిన అరిసెలు తయారీకి ప్రతి



నెలా 30 టన్నుల నెయ్యిని విజయ ఫెడరేషన్ నుంచే సరఫరా చేస్తున్నామని గుత్తా అమిత్ రెడ్డి వివరించారు. అనంతరము పలు గ్రామాల రైతులకు 20 లక్షల రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది తదనంతరం రైతులు ఎమ్మెల్యే వేములకు చైర్మన్ అమిత్ కు గజమాలతో సత్కారం చేయడం జరిగింది అనంతరం రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,సీనియర్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కౌన్సిలర్లు కుక్కల మోహన్ ఏర్పుల పరమేష్ దేశపాకలత రాజేష్ బొబ్బలి సందీపా రామిరెడ్డి,గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య,బెల్లి సభ్యులు బెల్లి సత్తయ్య ఎస్.కె షబానా ఇబ్రహీం,ఇమ్రాన్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న మల్లయ్యా,ఎద్దులపురి కృష్ణ,సర్పంచులు ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేష్, నాయకులు వనమా వెంకటేశ్వర్లు,కొసనమ్ అశోక్, రెమడాల నరసింహా, రంగ వెంకన్న, విజయ డైరీ అధికారులు మార్కెటింగ్ జనరల్ మేనేజర్ మోహన్ మురళి,ఇన్స్టిట్యూషన్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరాజు,దేవేందర్ కుమార్,ధనరాజ్,ప్రదీప్ రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన గాలికి వదిలేసి అంతర్గత కుమ్ములాటల్లో రేవంత్ ప్రభుత్వం.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి
జక్కలి రాజు యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:- తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి కేవలం అంతర్గత కుమ్ములాటలు, కుర్చీలాటల్లో మునిగిపోయిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి మార్క్ విఫల పాలనను ఎండగట్టారు.మంత్రి కొండా సురేఖ బర్తరఫ్.. కాంగ్రెస్‌లో పెచ్చుమీరిన ఆధిపత్య పోరు:కాంగ్రెస్ ప్రభుత్వంలోని అంతర్గత సంక్షోభం నేడు వీధికెక్కిందని విమర్శించారు. మంత్రి కొండా సురేఖని కేబినెట్ నుండి బర్తరఫ్ చేసిన విధానాన్ని చూస్తే కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీని తన సొంత జాగీరులా మార్చుకుంటున్నారని సొంత పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా పెదవి విరవడం కాంగ్రెస్ పతనానికి నాంది అని గుర్తుచేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేని ఈ ప్రభుత్వం కోట్లాది మంది తెలంగాణ ప్రజలను ఏ విధంగా కాపాడుతుందని ఆయన ప్రశ్నించారు."ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" : విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం:రాష్ట్రంలో విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై బిజెపి రాజీలేని పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేసిందని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలో వినూత్నంగా సాగిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" పోరాటం, సచివాలయ ముట్టడి కార్యక్రమాలు విద్యార్థుల పక్షాన బిజెపి ఉన్న నిబద్ధతను చాటిచెప్పాయన్నారు. బకాయిలు చెల్లించే వరకు విద్యార్థుల తరపున బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు.కక్షసాధింపు 22-ఎ జీవోతో భూములపై రేవంత్ సర్కార్ లూటీ దందా:పేద, మధ్యతరగతి ప్రజల భూములను లాక్కోవడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం వివాదాస్పద 22-ఎ భూ నిబంధనలను తీసుకొచ్చిందని మండిపడ్డారు. సామాన్య ప్రజల సొంత భూములను రిజిస్ట్రేషన్లు కాకుండా నిషేధిత జాబితాలో పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఈ లూటీ దందాను అడ్డుకోవడానికి బిజెపి శాసనసభాపక్ష నేత అలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో ధర్నా చౌక్ వద్ద రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. ఈ తుగ్లక్ 22-ఎ నిబంధనలను రద్దు చేసేవరకు బిజెపి విశ్రమించదన్నారు.బీసీల, పేదల పక్షపాతి నరేంద్ర మోదీ ప్రభుత్వమే:దేశంలో మరియు రాష్ట్రంలో బీసీలకు, నిరుపేదలకు నిజమైన న్యాయం చేసింది, చేస్తోంది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజెపి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుందని, కానీ బిజెపి మాత్రమే వారికి రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించిందని కొనియాడారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే ఖాయం అని రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో, హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో, అలాగే జడ్పీటీసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం, బిజెపి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని జక్కలి రాజు యాదవ్ పేర్కొన్నారు.

## సౌమ్య విద్యామందిర్‌లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



చిట్యాల క్రైమ్ మిర్రర్: పుస్తక విద్యతో పాటు విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయడం కూడా విద్యలో భాగమేనని సౌమ్య విద్యామందిర్ పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి చిత్రపటానికి, ఉట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టి కేరింతలు కొడుతూ సందడి చేశారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చిన్నారులకు పరిచయం చేయవచ్చన్నారు. శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బొడిగె రాణి, గండమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి, సూరోజు హర్షిణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా....!

-వాహనాలు పట్టుబడుతున్నా డోంట్ కేర్ అంటున్న వైనం.

- అధికారుల నిఘా ఎక్కడ..? చర్యలు ఎప్పుడు..?

- నిఘా నేత్రాలు నిద్రిస్తున్నాయని ప్రజల ఆరోపణలు..

కేశంపేట,( క్రైమ్ మిర్రర్): మట్టి తరలింపులో అడ్డు అదుపు లేకుండా రాత్రనకా పగలనకా విచ్చలవిడిగా చెరువులను, ప్రభుత్వ పొలాల నుంచి జెసిబిల సహాయంతో తరలిస్తూ అధికారులు,నాయకుల అండదండలతో మట్టి మాఫియా రెచ్చిపోతోందనే గుసగుసలు మండలంలో వినిపిస్తున్నాయి. మట్టి తరలింపు వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. మండలంలోని వేములనర్వ, సంతపూర్, కొత్తపేట, సంగెం, అల్వాల్ ,పుట్టోనిగూడ, బైర్ఖాన్ పల్లి తదితర ప్రాంతాల నుంచి జోరుగా మట్టి తరలింపు జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు, నిబంధనలపై స్పష్టత లేకుండానే మట్టి తరలిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**వాహనాలు పట్టుబడుతున్నా...డోంట్ కేర్!**

మండలంలోని వేములనర్వ, సంతపూర్, కొత్తపేట, పుట్టోనిగూడ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు, తరలింపు జోరుగా సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లు తదితర వాహనాల ద్వారా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.మట్టి తరలింపుపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ వాహనాలను పట్టుకుంటున్నప్పటికీ, పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. వాహనాలు పట్టుబడుతున్నా.. మట్టి తరలింపు మాత్రం ఆగకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటున్నారా..? తీసుకుంటే అక్రమ తరలింపు ఎందుకు కొనసాగుతోంది..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పట్టుబడిన వాహనాలే మళ్లీ రోడ్లపై..?**

కొన్ని సందర్భాల్లో అధికారులు టిప్పర్లు, జేసీబీలు పట్టుకున్నా... ఒకటి రెండు రోజులకే అదే వాహనాలు మళ్లీ అక్రమ రవాణాలో కనిపిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ తవ్వకాల వెనుక ఉన్న అసలు నిర్వాహకులను వదిలేసి... డ్రైవర్లు, చిన్నస్థాయి వ్యక్తులపైనే కేసులు నమోదు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి దందా వెనుక రాజకీయ అండదండలు, మద్దతు ఉండటంతోనే అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**మట్టి మాఫియా బరితెగింపు.**


అల్వాల గ్రామ శివారులోని ఒక వ్యవసాయ పొలంలో మట్టిని డంపు చేసి కొందరు అక్రమంగా అమ్ముకుంటున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో జూన్ నెలలో అట్టి డంపును రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. అలాంటి డంపును ఇటీవల కొందరు గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయారు. డంపు చేసిన మట్టిని అధికారుల కళ్ళు కప్పి తరలించుకుపోవడం చూస్తుంటే మట్టి మాఫియా ఎంతకు బరితెగించిందో అర్థం చేసుకోవచ్చు. దీనిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిఘా ఎక్కడ..?**

మట్టి తరలింపు రాత్రి వేళల్లో జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో పాటు దుమ్ము సమస్య తీవ్రంగా మారుతోందని రైతులకు నామమాత్రం డబ్బులు కట్టిస్తూ మట్టి మాఫియా మాత్రం లక్షల్లో దోచుకుంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మట్టి తవ్వకాలు, తరలింపులపై సంబంధిత







అధికారులు నిరంతర నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా..? ఎంత మేరకు తవ్వకాలకు అనుమతి ఇచ్చారు..? తరలింపునకు అవసరమైన పర్మిట్లు ఉన్నాయా..? అనే అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు ఎప్పుడు..?**

వాహనాలు పట్టుబడుతున్నా మళ్లీ మట్టి తరలింపు కొనసాగుతున్నాయంటే , అసలు సమస్య ఎక్కడ ఉందో అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. కేవలం వాహనాలను నామమాత్రంగా తనిఖీలు చేసి పట్టుకోవడంతో సమస్య పరిష్కారం కాదని, మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అనుమతులు, రవాణా వివరాలు, తవ్వకాల పరిమాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కేశంపేట మండలంలో మట్టి తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెడతారా..? అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారా..? అనేది వేచి చూడాలి.